ఆడవాళ్లను
చిత్రహింసలు పెట్టి
ఆనందించే
ఆ కామాంధుడికి
కలిగిన కనువిప్పు?

# దారుణం

ఎ. శ్రీనివాస
రెడ్డి
కథ

సమయం రాత్రి తొమ్మిది గంటలు. వెలుగు మీద విజయం సాధించిన చీకటి — మేఘాలను కమ్మేసి మురిసిపోతుంది.

బస్సువచ్చి ఆగింది. అందులోంచి దిగింది వినీల. చుట్టూ ప్రాంతాలను పరిశీలనగా చూసింది.

తన చదువు నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు వెళ్ళేప్పుడు వున్న గ్రామం వేరు ప్రస్తుతం తను చూస్తున్న పరిస్థితులు వేరు. ఈ రెంటి మధ్యనున్న తేడాను గమనిస్తూ తమ గ్రామం కూడా అభివృద్ధి చెందిందని సంతోషిస్తూ ముందుకు వెళ్లసాగింది.

అనుకోకుండా అక్కడే ఓ మూలన కూర్చున్న పిచ్చి దానిని చూసి ఆశ్చర్యపోయింది.

చిన్నప్పుడు తనతోపాటు చదువుకున్న సుజాత...! అది పిచ్చిది కావడం అందుక్కారణం. దగ్గరగా వెళ్లి ఆవిడ భుజంపై చెయ్యివేసి 'సుజాతా!' అని పిలిచింది.


ఆ పిలుపుకు బెదిరిపోతూ అక్కడ్నుంచి లేచి పరిగెత్త సాగింది సుజాత.

మరుకుదనంతో అందం, చదువు అన్నీ వున్న చలాకీ సుజాత అలా కావడానిక్కారణం...? ప్రక్కనే వున్న టీస్టాల్ వద్దకు వెళ్లి అక్కడున్న వారిని అడిగింది.

"ఎందుకడుగుతావు లేవమ్మా! దాని సంగతి! ఈ గ్రామ బకాసురుల ఆకలికి బలైపోయిన ఓ అబల" విచారంగా చెప్పాడు వాళ్లలో ఒకడు.

'అంటే' ప్రశ్నార్థకంగా చూసింది వినీల

"ఈ గ్రామంలో రాక్షసులిద్దరున్నారు.



వాళ్లకి కామదాహం వేసినప్పుడూ వారు చేసే దుర్మార్గాలను ఎవరైనా ఎదురించినప్పుడు గానీ ఈ గ్రామ వాసులను ఏదో ఒక కేసు క్రింద అరెస్టు చేసి వూరూ వాడంతా దిగంబరంగా త్రిప్పుతారు. ఆడవారినైతే — నంజుకు తింటారు...''

''ఇంత ఘోరమా...! ఈ విషయాన్నెవ్వరూ పట్టించుకోలేదా...? ఆ దురాచారులను అడ్డుకునేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదా...?

''ఎందుకు లేరమ్మా ఆ యెదవనాయళ్లకు బుద్ధి చెప్పడానికి మమ్ములనందరినీ ఏకం చేసి మాలో ధైర్యం నూరిపోసింది శ్యామికమ్మ''.

''పోనీ! ... ఆవిడెక్కడుంటుంది...'' శ్యామికను చూడాలన్న ఆత్రుత

''మా దైవం ఎక్కడుందో ఎవరికీ చెప్పం! ఎందుకంటే... ఆ నీచుల మీద శ్యామికమ్మ పెట్టిన కేసు కోర్టు ఈ నెలాఖరుకు వాయిదా వేస్తూ అప్పటి వరకు వాళ్లపై ఆరోపించిన విషయాలను నిరూపించే సాక్ష్యాలు తీసుకురావలసిందిగా ఆజ్ఞాపించింది''.

నడుస్తున్న వినీలకి ఒక ఆలోచన తట్టింది. ''ఇంట్లో వారికి సర్‌ప్రైజ్ ఇవ్వడానికి తను లా పరిక్షలో పాస్ అయ్యిన విషయం

దాచి వుంచాను. అలాగే ఆ విద్యతో శ్యామిక కేసును గెలిపించి వూరుని బాగుపరచి అటు తరువాత అమ్మా నాన్నకు ఈ విషయాలను చెబితే వారు ఉక్కిరిబిక్కిరై పోతారు సంతోషంతో'' అని ఆలోచించి వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది వినీల. శ్యామికను వెదుక్కుంటూ...

** ** **

అంతలో... రోడ్డుపై జనం ఏడుస్తూ పరుగెట్టడం చూసి ''ఏమైంది ఎక్కడికెళు తున్నారు మీరంతా...'' అని అడిగింది.

''శ్యామికను చంపేసారమ్మ'' బోరున విలపిస్తూ చెప్తున్న ఆ మాటలకు విస్తుపోతూ ...

''శ్యామికను చంపేసారా... మనుషుల్లో ఇంత క్రూరత్వమా! నో! ఇక వారి ఆటలు సాగడానికి వీల్లేదు. ఇకపై శ్యామిక పాత్రను నేను పోషిస్తాను ఎలాగైనా కేసు గెలిచి ఈ గ్రామాన్ని కాపాడతాను'' అని దృఢంగా నిశ్చయించుకుని శ్యామిక శవం పడివున్న ప్రాంతానికి వెళ్లింది — వినీల.

** ** **

ఎం.ఎల్.ఏ. ఇంట్లో ఫోన్ మ్రోగింది.

''హల్లో నేను పర్వతాలు...''

''నమస్కారం సార్! నేను వీరేశాన్ని మాట్లాడుతున్నాను''

''ఏంటయ్యా! గ్రామం ఏమంటుంది.. .?''

''ఏకు మేకై ఏకంగా మన తలలో గుచ్చుకోవాలని చూస్తుంది'' కోపం ఫ్లస్ విసుగుతో అన్నాడు వీరేశం.

''అదేంటయ్యా అలా మాట్లాడ్తావ్ — అసలేమైందీ''.

''ఇంకా ఏం కావాలి సార్! మనం దాన్ని అదే ఆ శ్యా...మి...క...ను చంపి ఆత్మహత్యగా నిరూపించామా అది ఆత్మహత్య కాదట. మీరు నేను కలిసి చేసిన హత్యట. అందుకు ప్రజల ముందు తప్పొప్పుకుని వారు వేసే శిక్షను అనుభవించాలట'' ప్రతి పదాన్ని వ్యంగంగా వత్తి పలుకుతూ చెప్పాడు వీరేశం.

''అబ్బా ఆపెయ్యవయ్యా! ఏదో చిలవలు పలువలు చేసి అల్లుకుంటారు... పాపం! అమాయకులు — అవునుగానీ మనం ఏకంగా వారి నడ్డి విరగ్గొట్టాం కదా! మనల్ని నిలదీసే అంతటి దమ్ము ఇంకా వాళ్ళలో ఎక్కడ్నుండొచ్చిందయ్యా.

''ఏమో సార్! ఒకటి మాత్రం నిజం! ఎవతో ఎర్రగా బుర్రగా వుంది. అది గ్రామస్థులనందరిని తోడుకుని వచ్చి స్టేషన్ ముందు న్యాయం చెయ్యమని ధర్నా చేస్తుంది సార్''.

''అలాగా...! అంతా అయిపోయిందనుకుంటే మధ్యలో ఇదెక్కడి నుండూడి పడిందండీ చికాకు ప్రదర్శిస్తు అన్నాడు పర్వతాలు.

''నాక్కూడా తెలీదుసార్! నా ఐదు సంవత్సరాల సర్వీసులో దాన్నెప్పుడూ మన గ్రామంలో చూడలేదండీ — అమ్మతోడు''.

''చూడు వీరేశం అది ఎవతైనా ఫరవాలేదు. మన ఫార్ములా ఉపయోగించు. అదీ... ఎంత దారుణంగా వుండాలంటే మళ్లీ ఈ గ్రామంలో ఎవరైనా సరే మనల్ని

కన్నెత్తి చూడ్డానిక్కూడా సాహసించకూడదు సరేనా''! కోపంగా ఆజ్ఞాపించాడు పర్వతాలు.

''అలాగే సార్ మీరు చెప్పాలేగానీ చిటికెలో పని కానించెయ్యనూ...'' అంటూ తృప్తిగా ఫోన్ పెట్టేసాడు వీరేశం.

** ** **

తన బెడ్ రూమ్‌లో ఏకాంతంగా కూర్చొని ఆలోచిస్తున్న పర్వతాలకి తలుపు కొట్టిన శబ్దం వినిపించింది.

బెడ్‌రూమ్‌లో వున్నప్పుడు — తలుపు కొట్టే హక్కు ఒక్క వీరేశంకే వుంది కాబట్టి. ''రా.. రా... రా'' అని పిలిచాడు.

''సా...ర్! మీ...రు నన్ను క్షమించాలి సార్'' భయంతో లోనికొస్తూ అన్నాడు వీరేశం.

''ఎందుకయ్యా నువ్వేం తప్పుచేసేవిప్పుడు''.

''ప్రతిసారీ ప్రసాదం మీకే ముందు పెట్టాలి. తరువాతే మేం తినాలి. కాని! ఈసారి ఈ...సా...రి'' చెమటలు పట్టిన ముఖాన్ని తుడుచుకుంటూ అన్నాడు వీరేశం.

''శ్యామిక కేసు చెప్పక ఏదో ప్రసాదం గొడవ చెబుతావేంది'''.

''అదే సార్... మీరు నన్ను క్షమించానంటేనే...''

''ఊ! క్షమించానులే! చెప్పూ.

''దాన్ని... అదే ఆ కొత్తదాన్ని మొదట నేనూ... కానిస్టేబుల్స్... సార్ ఇది మా తప్పుకాదు సార్! తప్పంతా దాందే! ఎందుకంటే ఎంత అందంగా వుంది సార్. తలుచుకుంటేనే ఇంకోసారి ఊ...ప్స్... అందుకే సార్ మొదట మేం పని కానిచ్చాం...''

''హ్హా...హ్హా...హ్హా! ఇది... ఇ...ది... చెప్పడానికి అంతలా భయపడాలా...!'' ఇంతకీ ఇప్పుడదెక్కడుందీ'' నవ్వుతూనే అడిగాడు పర్వతాలు.



## పాటు!

''మా ఆవిడకు సంగీతం అంటే వల్లమాలిన అభిమానం అందుకే ఫ్లాట్ కొనిచ్చాను... ఊదుకోమని''

''అదేమిటి... సగీతం ఇష్టమైతే ఫ్లాట్ ఎందుకు కొన్నావు... ఏ వీణో, ఫిడేలో ఇవ్వలేకపోయావా?''

''అమ్మమ్మో చేతితో వాయిస్తూ నోటితో పాటపాడే ప్రమాదం ఉంది''.

– కె.వి.మధుసూదనరావు (కాకినాడ)

"దాన్ని చూసి భయంతో ఎవ్వరూ మనకు ఎదురు తిరగకుండా వుండడానికి వీలుగా దాన్ని శ్యామికవున్న ఇంట్లోనే వుంచాం సార్''.

"అలాగా అక్కడికే పదా'' సంతోషంతో పొంగిపోతూ లేచాడు పర్వతాలు.

** ** **

ఆ యింటి తలుపు తెరువగానే పర్వతాలు ఎదురుగా కనిపిస్తున్న దృశ్యాన్ని చూసి నిశ్చేష్టుడై పోయాడు. ఒక్కసారిగా తన కళ్లని నమ్మలేకపోయాడు.

ఇది కలా — నిజమా? తెలియక కళ్లని మరోసారి తుడుచుకుని చూసి నిలువెల్లా వణికిపోతూ — అలాగే కుప్పకూలిపోయాడు.

అక్కడున్నది ఎవరో కాదు — కామాంధుల పైశాచికత్వానికి — బలై — కొనవూపిరితో కొట్టుమిట్టాడుతున్న — తన నొక్కగానొక్క కూతురు — వినీల.

●

